నూతన భవనం ప్రారంభానికి చర్యలు

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- పెద్దాపూర్ గురుకుల పాఠశాల సందర్శన

ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌ను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 5: పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో నిర్మాణం పూర్తయిన నూతన భవనాన్ని త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. సోమవారం ఆయన పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఇటీవల ఓ విద్యార్థి మృతి, మరో ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనకు సంబంధించిన వివరాలను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నూతన భవనంలో ఎలక్ట్రికల్ పనులు చేయాల్సి ఉందని, వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. నెల రోజుల్లో భవనాన్ని అందుబాటులోకి తెచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆకాంక్షను నెరవేర్చాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ కోరెపు రవి, నాయకులు దారిశెట్టి రాజేశ్, తేలుకంటి గంగాధర్, కాటిపెల్లి రఘు, చేపూరి జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణాధిత్య కుటుంబానికి పరామర్శ

పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురై మృతి చెందిన ఆరపేట గ్రామానికి చెందిన రాజారపు గణాధిత్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పరామర్శించారు. విద్యార్థి తల్లిదండ్రులు మహేశ్-లావణ్యతో మాట్లాడి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఊరూరా.. ఉత్సాహంగా

- జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం
- మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు

కొడిమ్యాల: చెప్యాలలో మొక్క నాటుతున్న అదనపు కలెక్టర్ రాంబాబు, తదితరులు

సారంగాపూర్/రాయికల్/మల్యాల/కోరుట్ల/మల్లాపూర్/ఇబ్రహీంపట్నం/మెట్‌పల్లి రూరల్/వెల్గటూర్/పెగడపల్లి/కొడిమ్యాల/మేడిపల్లి, ఆగస్టు 5: జిల్లా వ్యాప్తంగా సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు భాగస్వాములై మొక్కలు నాటారు. పరిసరాల పరిశుభ్రత, చెట్ల ఆవశ్యకతను వివరిస్తూ పట్టణాలు, గ్రామాల్లో అవగాహన ర్యాలీలు చేపట్టారు. పలు చోట్ల మానవహారం, శ్రమదానం చేశారు. కాగా, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంపీడీవో లచ్చాలు, ఎంపీవోలు రామకృష్ణ రాజు, శశికుమార్, విద్యాధికారి భీమయ్య, తహసీల్దార్లు రమేశ్, శ్రీనివాస్, పంచాయతీల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. రాయికల్ పట్టణంతో పాటు మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, డీఆర్డీవో సంపత్‌కుమార్, ఎంపీడీవో చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు. మల్యాల మండలంలో ఎంపీడీవో స్వాతి, ఎంపీవో ప్రవీణ్, ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలో మున్సిపల్ అధ్యక్షురాలు అన్నం లావణ్య, ఉపాధ్యక్షుడు గడ్డమీది పవన్, కమిషనర్ తిరుపతి, మేనేజర్ శ్రీనివాస్, టీపీఎస్ ప్రవీణ్, కౌన్సిలర్లు, మెప్మా ఆర్పీలు, యువజన సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో తహసీల్దార్ ప్రసాద్, ప్రత్యేకాధికారులు, ఎంపీవో చంద్రశేఖర్, కార్యదర్శులు, మెట్‌పల్లి మండలంలో ఎంపీవో మహేశ్వర్‌రెడ్డి, ఏపీవో తిరుపతి, వైద్యాధికారి అంజిత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, మాజీ ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. మల్లాపూర్ మండలంలో నిర్వహించిన కార్యక్రమాల్లో తహసీల్దార్ వీర్‌సింగ్, ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి, ఎంపీవో జగదీష్, మాజీ జడ్పీటీసీ ఎలాల జలపతిరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లో మండల ప్రత్యేకాధికారి జైసింగ్, తహసీల్దార్ ఆర్ శేఖర్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, నాయబ్ తహసీల్దార్ గంగాధర్, వెటర్నరీ డాక్టర్ శ్రీప్రియ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జగన్నాథం, కార్యదర్శులు కృష్ణారెడ్డి, ఎండీ హఫీజ్, నాయకులు మేర్గు మురళి, సందీప్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, పెగడపల్లి మండలంలో మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్‌రావు, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్, ఈజీఎస్ ఏపీఎం సమత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మహేశ్వరి, సుభద్ర, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, గ్రామ ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. కొడిమ్యాల మండలం చెప్యాలలోని రైస్ మిల్లు ఆవరణలో అదనపు కలెక్టర్ రాంబాబు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఆయా గ్రామాల్లో ఎంపీడీవో స్వరూప, ఎంపీవో వాసవి, డీఆర్డీవో అడిషనల్ పీడీ చరణ్‌దాస్, తహసీల్దార్ రాజమణి, డీటీసీఎస్ శ్రీనివాస్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్వామి, ఆర్ఐ కరుణాకర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతి తదితరులు పాల్గొన్నారు. మేడిపల్లిలో కలెక్టర్ సత్యప్రసాద్ పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్‌కుమార్, డీడబ్ల్యూవో నరేశ్, డీపీవో రఘువరన్, మండల ప్రత్యేకాధికారి సురేంద్రకుమార్, ఎంపీడీవో పద్మావతి, తహసీల్దార్ వసంత, ఎంపీవో నీరజ, ఏపీఎం అశోక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం'లో భాగస్వాములవ్వాలి

మొక్క నాటుతున్న కలెక్టర్ సత్యప్రసాద్, అధికారులు

జగిత్యాల రూరల్, ఆగస్టు 5: స్వచ్ఛదనం-పచ్చదనంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి కలెక్టర్ బీ సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో సోమవారం ఆయన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి కార్యక్రమంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఇల్లు, గ్రామం, పట్టణం స్వచ్ఛంగా, పచ్చగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం మొక్కలు నాటారు. డీపీవో రఘువరన్, జిల్లా సంక్షేమాధికారి నరేశ్, ఆర్డీవో మధుసూదన్, ఎంపీడీఓ రమాదేవి, ఎంపీవో రవిబాబు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

మొక్క నాటి నీళ్లు పోస్తున్న విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, ఆగస్టు 5: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచించారు. ధర్మపురిలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి ఆయన హాజరై అవగాహన ర్యాలీని ప్రారంభించారు. అనంతరం చింతామణి చెరువు కట్టపై నిర్వహించిన వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు నాగలక్ష్మి, సంగనబట్ల సంతోషి, జక్కు పద్మ, మేనేజర్ గంగాధర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కోరుట్ల రూరల్, ఆగస్టు 5: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనంపై గ్రామసభలు ఏర్పాటు చేసి, అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అయిలాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీవో పాల్గొని మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ కిషన్, ఏవో నాగమణి, ఎంపీవో కృపాకర్, ఏపీఎం శంకర్, ఏపీవో మమత తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే వ్యాధుల నివారణ

మెట్‌పల్లి, ఆగస్టు 5: పరిశుభ్రతతోనే వ్యాధులను నివారించవచ్చని మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత పేర్కొన్నారు. పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని ప్రధాన వీధుల వీదుగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. కమిషనర్ మోహన్, వైస్‌చైర్మన్ చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఆర్పీలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

రాయికల్, ఆగస్టు 5: విద్యార్థులు ఇష్టపడి చదివినప్పుడే మంచి మార్కులు సాధిస్తారని మున్సిపల్ చైర్మన్ హన్మాండ్లు, ఎస్ఐ అశోక్ పేర్కొన్నారు. రాయికల్‌లోని ప్రగతి ఉన్నత పాఠశాలలో సోమవారం ఆడిటోరియం, మినరల్ వాటర్ ప్లాంట్, ఐఎఫ్‌పీ ప్యానెల్‌ను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలె జయశ్రీశేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్‌కుమార్, ప్రెస్ క్లబ్ జేపీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలాధ్యక్షుడిగా లింగస్వామిగౌడ్

మల్లాపూర్, ఆగస్టు 5: సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మండలాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన బండి లింగస్వామి గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు బేట్ల చంద్రశేఖర్‌గౌడ్, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు ఏపూరి శ్రీనివాస్‌గౌడ్ సోమవారం నియామక పత్రం అందజేశారు. ఇక్కడ నాయకులు నాయిని శ్రీనివాస్‌గౌడ్, ముద్దం చంద్రప్రకాశ్‌గౌడ్, కట్ట నర్సాగౌడ్, ముద్దం శరత్‌గౌడ్, శేఖర్‌గౌడ్, నవీన్‌గౌడ్, వేణు, రాకేశ్ తదితరులున్నారు.

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దు

కథలాపూర్, ఆగస్టు 5: గ్రామాల్లో పారిశుధ్య పనుల్లో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం చేయవద్దని డీఎల్పీవో శంకర్ పేర్కొన్నారు. కథలాపూర్ మండలం ఊట్‌పల్లి, భూషణరావుపేట, తాండ్రాల, కథలాపూర్ గ్రామాల్లో సోమవారం ఆయన పర్యటించారు. వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందుతాయని, నీటి నిల్వలు లేకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఆయన వెంట కార్యదర్శులు రవి, సాయినాథ్, ఆనంద్, గపూర్ ఉన్నారు.

మండలాధ్యక్షుడిగా ప్రకాశ్‌నాయక్

కథలాపూర్, ఆగస్టు 5: గిరిజన సంఘం మండలాధ్యక్షుడిగా కలికోట తండాకు చెందిన ధరావత్ ప్రకాశ్‌నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సోమవారం గిరిజనులు సమావేశమై ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా బానోత్ గోపాల్‌నాయక్, సలహాదారులుగా లావుడ్యా దేవదాస్, ధరావత్ రాంసింగ్, లోక్యానాయక్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గసభ్యులను సన్మానించారు. ఈ సమావేశంలో మండలంలోని 9 గిరిజన తండాలకు చెందిన కులసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

రైలు కింద పడి యువకుడి మృతి

కోరుట్ల, ఆగస్టు 5: పట్టణంలోని ఎస్కోనిగుట్ట కాలనీకి చెందిన మెనూర్వర్ ఉమాకాంత్ (27) ప్రమాదవశాత్తు రైలు కిందపడి మృతి చెందాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉమాకాంత్ ఖమ్మంలో వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో పని చేస్తున్నాడు. ఇటీవల స్వగ్రామానికి వచ్చిన ఆయన తిరిగి ఖమ్మం వెళ్లేందుకు నిజామాబాద్‌లో రైలు ఎక్కాడు. కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండలం రామేశ్వరరావు పల్లె గ్రామ శివారుకు రైలు చేరుకోగానే ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందాడు. మృతుడి బ్యాగులో ఉన్న ఆధార్‌కార్డు చిరునామా ఆధారంగా రైల్వే పోలీసులు కుటుంబసభ్యులకు సమాచారం అందించారు.

ప్రభుత్వ కళాశాలకు స్మార్ట్ టీవీ బహూకరణ

కోరుట్ల, ఆగస్టు 5: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ప్రిన్సిపాల్ జిందం రాజేశ్, కామర్స్ అధ్యాపకుడు సోమ సంతోష్‌కుమార్, లైబ్రేరియన్ తోపారపు రమేశ్ సోమవారం కళాశాలకు స్మార్ట్ టీవీ బహూకరించారు. దాతలకు ప్రిన్సిపాల్ గౌసూర్ రహ్మాన్, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

కోరుట్ల రూరల్: తల్లి పాల ప్రాముఖ్యతను వివరిస్తున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ షమీమ్ సుల్తానా

జగిత్యాల రూరల్/ సారంగాపూర్/ మల్యాల/ కొడిమ్యాల/కోరుట్ల రూరల్/కథలాపూర్/పెగడపల్లి, ఆగస్టు 5: జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి, చలిగల్ గ్రామ పంచాయతీ కార్యాలయాల ఆవరణలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లావణ్య, అంగన్‌వాడీ టీచర్లు సమ్మక్క, కలీదా బేగం, లక్ష్మి, జయశీల, ఉమారాణి, శిరీష, పద్మ, భాగ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. సారంగాపూర్ మండలం నాయకపు గూడెం, తదితర గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లత, టీచర్ లక్ష్మి, కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. మల్యాల మండలం మానాల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పవిత్ర, అంగన్‌వాడీ టీచర్లు రత్నకుమారి, గంగాభవాని, తదితరులు పాల్గొన్నారు. కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప, ఎంపీవో వాసవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు మమత, సుధారాణి, ఉమ, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటనర్సమ్మ, ఐకేపీ సీసీలు పద్మ, మంగ, స్వరూప, తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల మండలం మాదాపూర్‌లో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ షమీమ్ సుల్తానా, కార్యదర్శి గంగజల, అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత, రాజ్యలక్ష్మి, మల్లిక, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. కథలాపూర్ మండలంలో వైద్యురాలు హిరణ్మయి, కార్యదర్శి పూజిత, అంగన్‌వాడీ టీచర్లు రజిత, రాణి లక్ష్మి, పద్మాంజలి, రాణి, తదితరులు పాల్గొన్నారు. పెగడపల్లి మండలం బతికపల్లిలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహేశ్వరి, కార్యదర్శి నిఖిల్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, శైలజ, మణెమ్మ, జమున, సఖీ కేంద్రం నిర్వాహకులు శారద, రజిత పాల్గొన్నారు.

పుకార్లు సృష్టిస్తే చర్యలు

జగిత్యాల కలెక్టరేట్, ఆగస్టు 5: పట్టణంలోని హజారీ మహేళా ప్రాంతంలో ఓ వ్యక్తి పిల్లలను కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని అదే ప్రాంతానికి చెందిన రూమన్ సోమవారం సదరు వ్యక్తిని పట్టుకొని జగిత్యాల టౌన్ పోలీసులకు అప్పగించాడు. సదరు వ్యక్తిని విచారించగా వరంగల్ జిల్లాకు చెందిన నవీన్‌గా గుర్తించినట్లు టౌన్ ఎస్ఐ తిరుపతి తెలిపారు. నవీన్ కొద్ది రోజులుగా పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, విక్రయించగా వచ్చిన డబ్బులతో భోజనం చేస్తుంటాడని చెప్పారు. కాగా, ఆదివారం మధ్యాహ్నం గంజ్ ఏరియాలో ఓ దశదినకర్మ కార్యక్రమానికి వెళ్లి భోజనం చేసిన నవీన్ హజారీ మహేళా వైపు వెళ్తుండగా చేతిలో సంచిని చూసి పిల్లల్ని కిడ్నాప్ చేసే వ్యక్తిగా పొరపడి పోలీసులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. పిల్లల్ని కిడ్నాప్ చేసే వ్యక్తులు జగిత్యాలలో సంచరించడంలేదని, అనవసర పుకార్లు సృష్టించి ప్రజలను భయాందోళనకు గురిచేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తిరుపతి హెచ్చరించారు.

పరామర్శ

సారంగాపూర్, ఆగస్టు 5: బీర్‌పూర్ మండలం కొల్వాయి, బీర్‌పూర్, నర్సింహులపల్లి గ్రామాల్లో ఇటీవల పలువురు మృతి చెందగా, బాధిత కుటుంబాలను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మసర్తి రమేశ్, వైస్ ఎంపీపీ బల్మూరి లక్ష్మణ్ రావు, కాంగ్రెస్ సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల అధ్యక్షులు రాంచందర్ రెడ్డి, సుభాష్, విండో చైర్మన్ నవీన్ రావు, నాయకులు ఉన్నారు.

ఘనంగా శ్రావణమాస వేడుకలు

కోరుట్ల/సారంగాపూర్/మారుతీనగర్/ధర్మపురి/పెగడపల్లి, ఆగస్టు 5: జిల్లా వ్యాప్తంగా సోమవారం శ్రావణ మాస వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కాగా, కోరుట్ల పట్టణంలోని షిర్డీ సాయిబాబా, వేంకటేశ్వరాలయం, హనుమాన్ ఆలయాల్లో స్వామివార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు జరిపించగా, మహిళలు కుంకుమపూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ అధికారులు, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాలతో పాటు మెట్‌పల్లి పట్టణంలోని ఆలయాల్లో భక్తులు స్వామివార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి అనుబంధ ఆలయమైన శ్రీరామలింగేశ్వరాలయం, పట్టణ శివారులోని అక్కపెల్లి రాజేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, రామలింగేశ్వరాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్వామి వారిని దర్శించుకున్నారు. పెగడపల్లి మండలంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కమిషనర్‌కు వినతి

రాయికల్, ఆగస్టు 5: పట్టణంలో కుక్కలు, కోతుల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కౌన్సిలర్లు కాంతారావు, శ్రీధర్, మహేందర్, మహేశ్ గౌడ్, నాయకులు సత్యనారాయణ, అనిల్ పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి

జగిత్యాల, ఆగస్టు 5: రాష్ట్ర ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గ్రామ పంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం డీపీవోకు వినతిపత్రం అందజేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All

WANTED

★ ప్రముఖ కార్పొరేట్ కాలేజ్ నందు పని చేయుటకు మార్కెటింగ్ అనుభవంగల యువతీ యువకులు కావలెను. జీతం: 35K+TA, అర్హత: గ్రాడ్యుయేషన్, ఏరియా: కరీంనగర్ మరియు పరిసర ప్రాంతాలవారు సంప్ర: 7731069689.
NT-332611

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

చిన్నారిని అభినందించిన చల్మెడ

ఐరాను అభినందిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనరసింహారావు

కథలాపూర్, ఆగస్టు 5: సిరికొండ గ్రామానికి చెందిన మారిశెట్టి-మౌనిక దంపతుల కూతురు (ఐదు నెలలు) ఐరా ఇటీవల 135 ఫ్లాష్ కార్డులను గుర్తించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో పేరు సంపాదించి, అవార్డు పొందింది. సోమవారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు చిన్నారి ఐరాతో పాటు తల్లిదండ్రులను అభినందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు మామిడిపెల్లి రవి, గండ్ర కిరణ్‌రావు, గంగారాం, రాజేశ్, సంజీవ్, భూమ గంగాధర్, కిరణ్, ముజీబ్, మహేశ్, రఫీ తదితరులున్నారు.

దొరికిన బంగారు గొలుసు అప్పగింత

రాయికల్, ఆగస్టు 5: ధర్మాజిపేటకు చెందిన గుగులోతు చిరంజీవి బంగారు గొలుసును ఆదివారం వెన్నెముద్దల గండి ప్రాంతంలో పోగొట్టుకున్నాడు. కాగా, రాయికల్‌కు చెందిన మోసిన్ బాబాకు దొరికింది. దీంతో అక్కడే ఉన్న వారికి మోసిన్ బాబా చెప్పాడు. విషయం తెలుసుకున్న చిరంజీవి సోమవారం బాబా వద్దకు వెళ్లగా గొలుసు అప్పగించాడు. బాబాను పలువురు అభినందించారు.

రామన్నపేట మాజీ సర్పంచ్ మృతి

మల్యాల, ఆగస్టు 5: రామన్నపేట గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ వకులాభరణం శ్రీనివాస్ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతికి మల్యాల, కొడిమ్యాల మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సంతాపం తెలిపారు.

అంజన్న ఆలయంలో శ్రావణ సప్తాహ ఉత్సవాలు

మల్యాల, ఆగస్టు 5: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శ్రావణ సప్తాహ ఉత్సవాలను ఆలయ అధికారులు, అనువంశిక అర్చకులు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు కఫీంధర్, ప్రధాన అర్చకులు జితేంద్రప్రసాద్, రఘు, రామకృష్ణ, ఉపప్రధాన అర్చకుడు చిరంజీవస్వామి, అర్చకులు శ్రీకాంత్, మారుతీ, అనిల్, వేదపండితులు రాజేశ్వర్‌శర్మ, పెద్దన్న శర్మ, ఆలయ ఏఈవో అంజయ్య, పర్యవేక్షకులు సునీల్, చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది చంద్రశేఖర్, సంపత్, లక్ష్మీరాజం, సుధాకర్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవత పూజారులకు గౌరవ వేతనం ఇవ్వాలి

మెట్‌పల్లి, ఆగస్టు 5: గ్రామ దేవత పూజారులను ప్రధాన పూజారులుగా గుర్తించి గౌరవ వేతనం ఇవ్వాలని గ్రామ దేవత పూజారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంగ ద్యావతి గంగాధర్ పేర్కొన్నారు. పట్టణంలోని సంఘ భవనంలో సోమవారం రాష్ట్ర స్థాయి గ్రామ దేవత పూజారుల సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ, సంఘ భవనం కోసం హైదరాబాద్‌లో ప్రభుత్వం స్థలం కేటాయించాలని, రుణాలు, బీమా సౌకర్యం కల్పించాలన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు ప్రభుదాస్, పబ్బ శివానందం, పురుషోత్తం, వెంకటేశ్వర్లు, అంబటి జలంధర్, ప్రకాశ్, గంగాధర్, ఉపేందర్, దేవతి భూమేశ్వర్, మురళి, లక్ష్మీనారాయణ, లింగస్వామి, సురేశ్, శేఖర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

తపాలా సేవలను సద్వినియోగం చ